ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 25-09-2025 పేజీలు : 9




# ఆశావహుల్లో ఉత్కంఠ

**వరంగల్, సెప్టెంబర్ 24 :**

స్థానిక ఎన్నికల ప్రక్రియ వేగవంతంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికే సర్పంచ్, వార్డు సభ్యులు, పరిషత్‌ల ఓటర్ల తుది జాబితాలు వెల్లడించారు. ఇదే క్రమంలో స్థానిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన రిజర్వేషన్ల ప్రక్రియ మూడు రోజులుగా కలెక్టర్ నేతృత్వంలో అత్యంత గోప్యంగా కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. బుధవారం ఉదయం మిగిలిన వార్డుల రిజర్వేషన్లు కూడా పూర్తిచేసి సీల్డ్ కవర్లో భద్రపరిచి ఉంచారు. ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఆయా కులాల నిష్పత్తి ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టారు. 2024 సంవత్సరంలో చేపట్టిన కులగణన ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లు, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థలు రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల ప్రక్రియపై రాజన్న సిరిసిల్ల జిల్లాలో అధికార యంత్రాంగం పూర్తిచేస్తున్న క్రమంలో వివిధ పార్టీల నాయకులు ఆశావహులు ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్ రిజర్వేషన్లు ఎలా వచ్చాయనే దానిపై ఆరా తీస్తున్నారు. అధికారికంగా ప్రకటించే వరకు గోప్యంగా ఉంచాలని ఎవరైనా రిజర్వేషన్లు లీక్ చేస్తే కఠిన చర్యలు తప్పవనే సంకేతాలు ప్రభుత్వం అధికారులకు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలో అత్యంత గోప్యంగా రిజర్వేషన్ల ప్రక్రియను చూస్తున్నారు.

- సీల్డ్ కవర్లలో రిజర్వేషన్లు భద్రం - మరో రెండు రోజుల్లో ప్రకటనకు అవకాశం
- జిల్లాలో 260 సర్పంచ్, 2268 వార్డు సభ్యులు - 12 ఎంపీపీ, జడ్పీటీసీ, 123 ఎంపీటీసీ స్థానాలు

## కుడా ఆధ్వర్యంలో బిల్డ్ నౌ యాప్‌పై

# అవగాహన సదస్సు..



హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి):

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'బిల్డ్ నౌ ' యాప్ పై కుడా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. 120 గ్రామాల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌లు, పంచాయతీ రాజ్ కార్యదర్శులు పాల్గొన్నారు. చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వైస్ చైర్మన్ చాహత్ బాజపేయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

మిగతా 8లో...

## ములుకనూరులో ఎన్‌డిడిబి వజ్రోత్సవ వేడుక



5 లో..

## మహాదేవపూర్ సర్కిల్ తనిఖీ చేసిన కాటారం డిఎస్పి




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్కిల్ ఆఫీస్ లో డిఎస్పి సూర్యనారాయణ బుధవారం రోజున తనిఖీ చేశారు.వార్షిక తనిఖీల్లో భాగంగా సర్కిల్ సంబంధించిన ఫైల్స్, కేసులు, నేర నియంత్రణ విచారణ ప్రక్రియ సంబంధించిన పలు సూచనలు అధికారులకు చేస్తూ ఫైళ్లను క్షుణంగా పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై పవన్ కుమార్ మరియు ఎస్సై శశాంక్ పాల్గొన్నారు.

## ఎం సిపిఐయు కన్వీనర్‌గా జన్ను రమేష్ రమేష్



**చెన్నారావు పేట సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** ఎం సిపిఐయు చెన్నారావుపేట మండల పార్టీ కన్వీనర్ గా జన్ను రమేష్ నియమించడం జరిగింది అని ఎంసీపిఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దాపురం రమేష్ ప్రకటించడం జరిగింది.

## చెన్నారావుపేట బిఆర్ఎస్ ఎన్నికల కమిటీ కన్వీనర్ గా జక్కా అశోక్

**చెన్నారావుపేట సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):**



స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ,నర్సంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాలకు ఎన్నికల కమిటీలను ఏర్పాటు చేస్తున్నాము, మండల పార్టీ అధ్యక్షులు మరియు మండల,గ్రామ కమిటీల సమన్వయంతో ఎన్నికల కమిటీ మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలను నాయకులను సమన్వయపరిచి ఎన్నికలలో విజయం సాధించే దిశగా ఈ కమిటీలు పనిచేస్తాయిచెన్నారావుపేట మండల ఎన్నికల కమిటీ జక్కా అశోక్ (కన్వీనర్) తూటి శ్రీనివాస్ బానోత్ పత్తి నాయక్ బోడ బద్దునాయక్ జున్నూతల మహేందర్ రెడ్డి చెరుకుపల్లి విజేందర్ రెడ్డి పార్టీ ఆదేశానుసారం నియమించబడిన ఎన్నికల కమిటీలు క్రమశిక్షణతో, సమన్వయంతో పార్టీ సూచనల సలహాల మేరకు పని చేయాలి.

## దుర్గామాత దీవెనలు వెంకటాపురం గ్రామ ప్రజలపై ఎప్పటికి ఉండాలి

**సంగెం,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి):**



మండలంలోని వెంకటాపురం గ్రామ ప్రజలకు దుర్గామాత దీవెనలు ఎప్పటికి ఉండాలని యాదవ సంఘం కుల పెద్ద మనిషి,గ్రామ బొట్టు దారుడు,న్యాల అశోక్ యాదవ్,మాటూరి సాంబమూర్తి గౌడ్,బండకింది వెంకటేశ్వర్లు గౌడ్,బొమ్మ వెంకన్న గౌడ్ బుధవారం రోజున గ్రామంలో ఉన్న దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకున్నారు.జగన్మాత దుర్గాదేవి దయ అందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన

# ఆర్డీఎఫ్ విద్యార్థిని స్వాతి

**- నాన్న వ్యవసాయం, అమ్మ కూలిపని**

**- ఆర్డీఎఫ్ పాఠశాల అధ్యాపకుల నిరంతర ప్రోత్సాహం నన్ను పెద్ద లక్ష్యం వైపు నడిపించాయి**



**పర్వతగిరి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని (ఆర్డీఎఫ్) వనితా అచ్చుతా పాయి జూనియర్ కళాశాల విద్యార్థిని బండారి స్వాతి సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన స్వాతి తండ్రి వ్యవసాయం, తల్లి కూలి పనులు చేసుకుంటూ గడిపే సాధారణ కుటుంబం. ఉన్న ఒక ఎకరం భూమిలో అర ఎకరం అమ్మి ఆమె విద్య కోసం పెట్టుబడి పెట్టిన తల్లిదండ్రుల త్యాగం ఆమె విజయానికి పునాది అయ్యింది. ఆర్డీఎఫ్ పాఠశాలలో చదువుకొని 10/10 జిపిఏతో ఎస్ఎస్సీ పూర్తి చేసిన స్వాతి, ఆర్డీఎఫ్%-%వనితా అచ్చుతా పాయి జూనియర్ కళాశాలలో బైపిసి చేసి 974/1000 మార్కులు సాధించింది. మొదటి ప్రయత్నంలోనే ఈఎంసెట్‌లో 12,080 ర్యాంకు, నీట్‌లో అర్హత సాధించింది. తరువాత హైదరాబాదులోని ఓ ప్రైవేట్ అకాడమీలో లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుని 2023%-%24లో ఈఎంసెట్ 1300 ర్యాంకు, నీట్ 5200 ర్యాంకు సాధించింది. ఇంకా మెరుగైన ర్యాంకు కోసం 2024%-%25లో స్వంతంగా చదివి ఈఎంసెట్ 404 ర్యాంకు, నీట్ 926 ర్యాంకు సాధించింది.స్వాతి విజయం తెలిసిన వెంటనే ఆర్డీఎఫ్%-%వనితా అచ్చుతా పాయి జూనియర్ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ. జనార్దన్ మాట్లాడుతూ "స్వాతి ఎంబీబీఎస్ సీటు సాధన మా కళాశాల గర్వకారణం. గ్రామీణ విద్యార్థులకూ ఉన్న సామర్థ్యానికి ఇది నిదర్శనం" అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు, ఏహెచ్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు జయశంకర్, శ్రీధర్, మహేశ్వర్, సంతోష్, సైదులు, గుంషావళి, ప్రవీణ్, శ్రీలత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.నిరుపేద కుటుంబంలో ఆణిముత్యం విద్యార్థిని స్వాతి మాటలు..నాన్న వ్యవసాయం, అమ్మ కూలి. కానీ ఆర్డీఎఫ్ పాఠశాల వాతావరణం, అధ్యాపకుల నిరంతర ప్రోత్సాహం నన్ను పెద్ద లక్ష్యం వైపు నడిపించాయి. 'మంచి ర్యాంకు సాధిస్తావు' అని ప్రతి రోజు ప్రేరేపించారు. ప్రత్యేకంగా ఆర్డీఎఫ్-వనితా అచ్చుతా పాయి జూనియర్ కళాశాలలో లభించిన నాణ్యమైన బోధన, లైబ్రరీ, ల్యాబ్ సదుపాయాలు, అధ్యాపకుల వ్యక్తిగత శ్రద్ధ నన్ను మరింత కృషి చేయించేలా చేశాయి. ఈ ర్యాంకు సాధన కోసం రోజూ నేను 12 గంటలు చదివాను. కళాశాల యాజమాన్యం అందించిన ప్రోత్సాహంతో ఈ రోజు నేను ఎంబీబీఎస్ సీటు సాధించగలిగాను అని స్వాతి తెలిపింది.

## పారు పెల్లి సుధాకర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలో బుధవారంబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పారుపల్లి సుధాకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అధిక వర్షాలు యూరియా కొరతతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**-ఏఐకెఎఫ్ ఆధ్వర్యంలో పంటలను పరిశీలించిన బృందం**



**సంగెం,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి):** అధిక వర్షాలు యూరియా కొరతతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకెఎఫ్)జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు.బుధవారం రోజున ఏఐకెఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని కుంటపల్లి రామచంద్రపురం గవిచర్ల గ్రామాలలో రైతులు వేసిన పత్తి మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఏఐకెఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ..రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలు వేస్తే అధిక వర్షాలు యూరియా కొరతతో పంటలు తీవ్రంగా దెబ్బతిని దిగుబడి రాని స్థితి నెలకొన్నదని దాంతో రైతాంగం తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే క్షేత్రస్థాయిలో రైతుల పంటలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి సహాయక చర్య చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ క్రమంలో పంటల దిగుబడి కోల్పోయిన నష్టపోయిన రైతులకు ఎకరానికి కనీసం 20 వేల రూపాయల పరిహారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గోనె రామచందర్,రౌతు శ్రీనివాస్,ఎనబోతులసాంబయ్య,సోమిడిరవి,రాజశేఖర్,వీరస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని దీపిక ఎంపిక

### -అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్



**సంగెం,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి):** సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న చింతలపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని దీపిక నిజామాబాద్‌లో జరగబోయే కబడ్డీ పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుపి.రాము,ఫిజికల్‌డైరెక్టర్‌పి.శ్రీధర్,బుధవారం రోజున అభినందించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జిల్లా కబడ్డీ అసోసోయేషన్ అధ్యక్షులు ప్రోద్భలంతో ప్రతిభ కనబరచి,రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో రాణించాలని ఉపాధ్యాయ బృందం సంగెం మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టుపల్లి ఏలియా,పలువురు గ్రామస్తులు దీపికను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.డి.సాబీర్,నీరజ,దేవేందర్‌రెడ్డి,ప్రసాద్,కొమురయ్య,జ్యోతి,రాజు,వెంకటాచలం,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గట్ల సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి, బియ్యం, నూనె పంపిణీ చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోనిరుపేద కుటుంబాలకు అండగా ఉండి సేవలందిస్తున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సేవలు అభినందనీయమని మండల ప్రజల అభిప్రాయము వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన గట్ల సత్యనారాయణ ఇటీవల మైలారం బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ మరియు 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల తాజా మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు సంధి వంశీధర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, బైరు యాకయ్య, గబ్బేట యాకయ్య, గుడెల్లి వెంకటయ్య, గుగులోత్ చందు నాయక్, పసునూరి శ్రీనివాస్, కోలా కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్,శివమణి, మెరుపోజు సునీల్, కోలా నాగరాజు, ఐలయ్య, బోయిని కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**హసన్‌పర్తి, సెప్టెంబర్-24(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి కండువాతో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజును ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాగరాజు ముఖ్య అతిథిగా ప్రారంభించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.అదేవిధంగా మండల పరిధిలోని కళ్యాణలక్ష్మి, షాధీ ముబారక్ పథకాల కింద ఐదుగురు లబ్ధిదారులకు రూ.5 లక్షల 580 చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ అనంతసాగర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం రూ.50 లక్షల నిధులు మంజూరు చేశామని, త్వరలోనే పనులు పూర్తి చేసి ఆలయాన్ని సుందరీకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు కుమార్, వట్టే శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రెడ్డి, చంటి రెడ్డి, రామంచ ఐలయ్య, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల రామకృష్ణ గౌడ్ ను పరామర్శించిన గౌడ సంఘం నాయకులు



**టేకుమట్ల సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి న్యూస్:** బిఆర్ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణగౌడ్,ఆయన సతీమణి ఇటీవల ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగాప్రమాదవశాత్తుకిందపడటంతోగాయాలపాలయ్యారు. ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ గౌడ సంఘం నాయకులు వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పినారు.ఈ సందర్భంగా వెలిశాల, పంగిడిపల్లె,పెద్దంపల్లి గౌడ సంఘంఅధ్యక్షులుబండిశ్రీనివాస్‌గౌడ్,పోశాలచంద్రమౌళిగౌడ్,పల్లెర్లపోషాలుగౌడ్,పైడిపల్లి కిరణ్ గౌడ్,జోర్ధార్ విలేకరి పోశాల నరేష్ గౌడ్,కోలాతిరుపతి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేసిన వ్యక్తులు అరెస్ట్

**శాయంపేట సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి :** ఒక కుటుంబ సభ్యులను మోసం చేసి ఆ కుటుంబ యజమాని చనిపోవడానికి కారణమైన వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు, ఎస్ఐ పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట గ్రామానికి చెందిన మామిడి సదాశివ, సదానందం మరియు శ్రీదేవి ముగ్గురు కలిసి వారి అవసరాల నిమిత్తం శాయంపేటలో వారికి ఉండబడిన ఇంటిని అమ్ముటకు నిర్ణయించుకొని అదే గ్రామానికి చెందిన బాల్నే తిలక్ బాబు తో ఇంటి విలువ 41,25,000 లకు ధర నిర్ణయించుకున్నారు. భయనగా 15 లక్షల రూపాయలు పెద్దల సమక్షంలో ఇచ్చి మిగతా డబ్బులు రిస్ట్రేషన్ సమయంలో ఇచ్చుటకు అగ్రిమెంట్ చేసుకొని, రిజిస్ట్రేషన్ చెయ్యకుండా బయనంగా ఇచ్చిన డబ్బులు ఇవ్వకుండా కొన్ని రోజులుగా ఇబ్బందులకు గురి చేయడంతో అట్టి బాధతో బాల్నే తిలక్ బాబు గుండెపోటు తో మరణించాడని తన భార్య బాల్నే కవిత పిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుల మూడు నెలల నుండి పారరిలో ఉన్నారు. మంగళవారం నిందితురాలు మామిడి శ్రీదేవి వల్ల ఇంటికి వచ్చిందని సమాచారం రాగా వెంటనే పోలోసులు ఆమెను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం పరకాల కోర్టులో హాజరు పరిచారు. మిగతా ఇద్దరి గురించి నిగా పెట్టి పారారిలో వున్న నేరస్తుడు హైదరాబాద్ లో వున్నాడని సమాచారం రాగ అక్కడికి వెళ్లి నేరస్తుడు మామిడి సదశివ ని పట్టుకొని రిమాండ్ నిమిత్తం పరకాల కోర్టు నందు హాజరు పరచడం జరిగిందన్నారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన పురాణం రాజేందర్ అను వ్యక్తిని కూడా ఆన్లైలోనే పెట్టుబడి పెడితే రెట్టింపు లాభం వస్తుంది వారు ముగ్గురు మోసం చేసారు అని రాజేందర్ ఫిర్యాదు చేయగా ఆ ముగ్గురిపై మరొక చీటింగ్ కేసు నమోదు అయినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా ఇలాంటి మోసాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందన్నారు.

## రాజకీయ నాయకులు అవకాశవాదులు, ప్రజలు గమనించాలి



**శాయంపేట సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి :** గత రెండు రోజుల నుండి స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వంసన్నద్ధమవుతున్నట్టుగా కనబడుతుంది. కావున రాజకీయ నాయకులు అవకాశవాదులని ఓట్ల కోసం వచ్చినప్పుడు ఒక మాట గెలిచాక మరొక మాట మాట్లాడుతున్నారని ప్రజలు గమనించాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా హన్మకొండ జిల్లా కార్యదర్శి వంగర సాంబయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పనులను నాటి పాలకులు నేటి పాలకులు విస్మరించారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలంతా అవకాశవాదులకు గట్టిగా మీ ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. శాయంపేట మేజర్ గ్రామపంచాయతీ 5600 ఓట్లు ఉన్నాయని గ్రామ పంచాయతీ కార్యాలయం వర్షానికి అంతా నీళ్ల మయం అవుతున్నప్పటికీ ఏ రాజకీయ నాయకుడు పట్టించుకోకపోవడం లేదన్నారు. ఇప్పుడున్న నాయకులు శాయంపేట ప్రధాన కూడలి నుండి బూర కుమారస్వామి ఇంటి వరకు రోడ్డు వేశారనిసైడ్ కాలువలు విస్మరించారని దానివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారనిగతంలో నేటి పాలకులు సమస్యలను పరిష్కరిస్తాం జరిగిన తప్పులను సరిదిద్దుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు.శాయంపేట గ్రామంలో ఇల్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని 20 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఇండ్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాయంపేట గ్రామ జనాభాకు తగ్గట్టుగా ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇవ్వలేదని అన్నారు. అదేవిధంగా శాయంపేట గ్రామంలో ప్రధానంగా కోతులు కుక్కల బెడద తీవ్రంగా ఉన్నదని ఇండ్లలో చొరబడి ఆహార పదార్థాలను ధ్వంసం చేస్తూ చిన్న పిల్లలు మహిళలు వృద్ధులను గాయపరుస్తున్నాయని ఈ విషయంపై అనేకసార్లు అధికారులకు చెప్పిన ప్రజలను పట్టించుకున్న వారే లేరని అన్నారు.రానున్న ఎన్నికల్లో ఆశావహులు నిత్యం ప్రజలను పీడిస్తున్న సమస్యల పరిష్కారం కొరకు ఇప్పటినుండే ఆచరణ అమలు చేసే వారిని ఎన్నుకోవాలనిమందు రూపాయలు పంచి గెలుస్తామనే వారికి మీ ఓటుతో సరియైన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

# ఏండ్లు గడిచిన ఎస్సీ రిజర్వేషన్ కు నోచుకోని గ్రామం

## గ్రామ పంచాయతీ పుట్టినప్పటి నుంచి ఎస్సీ రిజర్వేషన్ రాకుండా రాజకీయంగా దగా చేస్తుండ్రు

### ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దూడపాక శ్రీనివాస్ మాదిగ

**టేకుమట్ల సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి న్యూస్ :** రాజకీయ పదవులు అనుభవించడానికి మేము అర్హులం కాదా..?మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామ సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సీ కి కేటాయిం చాల్సిందే అని దూడపాక శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు రాఘవరెడ్డిపేట గ్రామపంచా యతీ ఎస్సీ రిజర్వేషన్ కు నోచుకోలేదని,ఏండ్లు గడిచిన ఎందుకు ఎస్సీ రిజర్వేషన్ కేటాయించడం లేదని..?సర్పంచ్ ఎన్నికల్లో రాజకీయ పదవులు అనుభవించడానికి మేము అర్హులంకాదా..?రాజకీయంగా దగాకు గురవ్వడమేనా.ఎన్నికల్లోపంచాయతీ రిజర్వేషన్లు కేటాయించే అధికారులు తెల్పాలనీ డిమాండ్ చేశారు.ఓట్లు వేసే యంత్రాలుగానే కాదు పరిపాలన వ్యవస్థలో భాగమై రాజకీయ పదవుల్లో సైతం అవకాశాలు రావాలని పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లను కేటాయించాలన్నారు. ఎన్నో ఏళ్ల నుండి



ఇప్పటివరకు తరత రాలుగా ఎస్సీ రిజర్వేషన్ రావడం లేదంటేఎంత అన్యాయం చేస్తున్నారనిమండిపడ్డారు. జనరల్ స్థానాలు వచ్చిన పోటీకి వచ్చే వారి కుల,ధన బలాలతో పోటీ పడే స్థాయిలోఎస్సీ కులాల ప్రజలు లేరని,అందుకు ఈసారైనా పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లను తేల్చే అధికారులు తక్షణమే స్పందించి ఎండ్ల తరబడి జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి రాఘవరెడ్డిపేట గ్రామపంచాయతీకి ఎస్సీ రిజర్వేషన్ కేటాయిం చాలని డిమాండ్ చేశారు.రాజకీయంగా అణిచివేతలే ఎదురైతే అభివృద్ధిలో కూడా అన్యాయమే జరుగుతుందని,వచ్చే నిధులు కానీ,సంక్షేమ అవకాశాలు ఎస్సీ వర్గాల ప్రజలకు అందకుండా పోతున్నాయని,గుర్తించే పరిస్థితే కనబడటం లేదని అన్నారు.అందుకు జిల్లా కలెక్టర్,ఆర్డీవో పంచాయతీ అధికారులు స్పందించి ఎస్సీ రిజర్వేషన్ వచ్చేలా మా గ్రామానికి సామాజిక న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# ఎన్ఎస్ఎస్ విద్యార్థుల కృషితో మండల కేంద్రం పరిశుభ్రం

**దామెర, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** ఎన్ఎస్ఎస్ విద్యార్థుల కృషితో దామెర మండల కేంద్రం పరిశుభ్రం అయ్యింది. జాతీయ సేవా పథకం ఎన్ఎస్-ఎస్ ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాల, హనుమకొండ యూనిట్ వన్,యూనిట్ టూ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం 5వ రోజు కొనసాగింది. 5వ రోజు శిబిర కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే ఎన్ఎస్ఎస్ ప్రార్థన గీతంతో ఆరంభించి శారీరక వ్యాయామం మరియు యోగా చేయడం జరిగింది. అనంతరం శ్రమదాన కార్యక్రమంలో భాగంగా దామెర గ్రామంలోని పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామ పంచాయతీ ఆవరణ లోని పరిసరాలను శుభ్రపరచి ముళ్లపొదలను, పిచ్చి మొక్కలను తొలగించి మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా పరకాల ఏసీపీ సతీష్ బాబు, సిఐ శాయంపేట రంజిత్ రావు, దామెర ఎస్ఐ అశోక్ లు పాల్గొని వాలంటీర్లు చేస్తున్న సేవలను అభినందించారు. మధ్యాహ్నం ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులలో భాగంగా మేకల విష్ణుకాంత్ కన్స్ట్రక్షన్ టెక్నాలజీ కోర్స్ లెక్చరర్ ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ.. సామాజిక సేవ ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాభివృద్ధి జరుగుతుందని తెలియజేస్తూ గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాల ద్వారా విద్యార్థుల్లో మానసిక పరిపక్వత వృద్ధి చెందుతుందని తెలియజేస్తూ పర్యావరణ సమతుల్యతకు ప్రతి విద్యార్థి విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.




అనంతరం మరో వక్త అశోక్ మోరే అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాల మాట్లాడుతూ.. తరగతి గదికి పరిమితం కాకుండా సమాజంలో భాగస్వాములుగా ఉండి సామాజిక వికాసానికి, మానసిక సంఘర్షణ నివారణకు ఇలాంటి ప్రత్యేక శిబిరాలు దోహదపడతాయని తెలియజేశారు. అనంతరం జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. ప్రవీణ్ కుమార్, డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్ , ప్రభుత్వ ఉపాధ్యాయులు దామెర రాజేందర్, కళాశాల అధ్యాపకులు పి.విజయ్ కుమార్, పోషిని మహేందర్, మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి

**హసన్‌పర్తి, సెప్టెంబర్-24(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని పలు మండలాల్లో పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు నాలుగు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బయ్యాగోని సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు.జీతాలు లేక ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న ఆపరేటర్లు చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. మొన్నటికి మొన్న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన సోమిరెడ్డి అనే యువకుడు మూడు నెలలుగా జీతం రాక తీవ్ర ఇబ్బందులకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. ఇది ముమ్మాటికీ



ప్రభుత్వ హత్యేనని ఆయన మండిపడ్డారు. తమ కుటుంబాలను పోషించుకునే పరిస్థితి లేకుండా రోజురోజుకీ ఇబ్బందులు పెరుగుతున్నాయని సురేష్ వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను విడుదల చేయడంతోపాటు, మరణించిన సోమిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జీతాల ఆలస్యాలు ఎంతటి తీవ్ర సమస్యలకు దారితీస్తున్నాయో ప్రభుత్వం గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు సమయానికి జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# స్కానింగ్ సెంటర్లు కచ్చితంగా నిబంధనలు పాటించాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):**




జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆస్పత్రులలో నిర్వహించే స్కానింగ్ సెంటర్లు కచ్చితంగా నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా మెడికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్ లతో పాటు ఇప్పటికే ఉన్న స్కానింగ్ సెంటర్లకు అనుమతి గురించి అడ్వైజర్ కమిటీ ముందు ఉంచామన్నారు.ఆరోగ్యశాఖ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగినదనీ తెలిపారు.సీనియర్ సివిల్ జడ్జ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగరాజు మాట్లాడుతూ లింగ నిర్ధార పరీక్ష చేయడం చట్టరీత్యా నేరం వీరికి కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు.విడుదలవారీగా ఆశలకు ఏఎన్ఎం లకు సమావేశం నిర్వహించి డాక్యుమెంట్ ఫిల్మ్ ద్వారా మోటివేట్ చేసే విధంగా ప్లాన్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, గైనకాలజిస్ డాక్టర్ అనీషా మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆద్యంతం అలరించిన పందిళ్ళ శేఖర్ బాబు స్మారక నాటకోత్సవం

### ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్

**హనుమకొండ 24 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఎఫ్ డి సి ఆధ్వర్యంలో జరుగుతున్న పందిళ్ళ శేఖర్ బాబు స్మారక నాటకోత్సవం 2025 రెండవ రోజు ఉభయ రాష్ట్రాల స్థాయి నాటక పోటీలు కాళోజీ కళాక్షేత్రం వేదికగా వైభవంగా కొనసాగాయి.ముఖ్య



అతిథిగా వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, విశిష్ట అతిథిగా పూర్వ కుడా చైర్మన్ శ్రీ సుందర్ రాజ్ యాదవ్, ఆత్మీయ అతిథులుగా రాధారపు సంజీవరెడ్డి, పెండెం రమేష్ బాబు, హనుమకొండ జిల్లా నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడు వోడపల్లి చక్రపాణి హాజరయ్యారు. సభాధ్యక్షులుగా జి. గిరిజ మనోహర్ బాబు, ఆకుల సదానందం పాల్గొని దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, “పందిళ్ళ శేఖర్ బాబు తన నటనతో ఉభయ రాష్ట్రాల్లో విశిష్ట స్థానం సంపాదించడమే కాకుండా, వరంగల్ ప్రతిష్ఠను దేశవ్యాప్తంగా చాటించారు. కళను ప్రాణంగా భావించి జీవితాంతం సేవ చేసిన నిజమైన కళాసేవకుడు” అని పేర్కొన్నారు.సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ, “నాటకం సమాజానికి దర్పణం. అస్పృశ్యకత వంటి సామాజిక సమస్యలను వేదికపై నిజ జీవిత పాత్రలుగా ఆవిష్కరించి ప్రజలకు చైతన్యం కలిగించేది నాటకమే” అన్నారు.వోడపల్లి చక్రపాణి మాట్లాడుతూ, “నాటకాల ద్వారా సమాజంలో మంచి చెడులను విశ్లేషించే శక్తి ఉంది. ప్రజల్ని ఆకర్షించి చైతన్యపరిచే శక్తి నాటకరంగానిది. అయితే నాటకాలపై ఆసక్తి తగ్గిపోవడం విచారకరం, వాటిని ఆదరించాలని” అన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు చెందిన రంగస్థల కళాకారుడు ఏ.ఎస్. రంగాచార్యులుకు పందిళ్ళ శేఖర్ బాబు స్మారక పురస్కారం అందజేశారు.తదనంతరం ప్రదర్శనలో భాగంగా:గోవాడ క్రియేషన్స్, హైదరాబాద్ వారి “అమ్మ చెక్కిన బొమ్మ” (ట్రాన్స్‌జెండర్ల కథాంశం) నాటకం డాక్టర్ వెంకట్ గోవాడ దర్శకత్వంలో అద్భుతంగా ప్రదర్శించబడింది. దీనికి ఆకుల సదానందం మరియు సోదరులు పారితోషకం అందజేశారు.అనంతరం సుమిత్ర యూత్ అసోసియేషన్, మధిర (ఖమ్మం) వారి “కస్తూరి తిలకం” పద్యనాటకం సురభి టెక్నిక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. దీనికి రాధారపు సంజీవరెడ్డి పారితోషకం అందజేశారు.ఈ కార్యక్రమంలో వల్లంబట్ల నాగేశ్వరరావు, నేరెళ్ల శోభారాణి, కళా రాజేశ్వరరావు, వనం లక్ష్మీకాంతరావు, పందిళ్ళ అశోక్ బాబు, సీత వెంకటేశ్వర్లు, మాడిశెట్టి రమేష్, వనపర్తి ప్రసాద్, దేవరాజు రవీందర్, జూలూరి నాగరాజు గౌడ్, కవులు, కళాకారులు, కళాభిమానులు, నగర ప్రజలు పాల్గొని రసవత్తర నాటకాలతో మంత్రముగ్ధులయ్యారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## విడ్స్ కౌన్సిలర్, మారేపల్లి క్రాంతి కుమార్




**శాయంపేట సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి :** సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్బిఐ విడ్స్ కౌన్సిలర్ మారేపల్లి క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్బిఐ సహకారంతో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహన, మరియు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వీడియోల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు, అదేవిధంగా సైబర్ బారిన పడితే 24 గంటల లోపు 1930 కి కాల్ చేసి రక్షణ పొందవచ్చు అని తెలియజేశారు, అదేవిధంగా ప్రతి ఒక్కరికి ఆర్థిక క్రమశిక్షణ ఎంత అవసరమో అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ముందు జాగ్రత్త మరియు అవగాహన అంతే ముఖ్యమని అన్నారు, ప్రస్తుత సమాజంలో రోజురోజుకు ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ నేరాల కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, దీనికి కారణం అవగాహన లోపమే అన్నారు.మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా సైబర్ నేరగాళ్లు మీరు బహుమతులు గెలుచుకున్నారు అని, లోన్ యాప్స్ క్లిక్ చేయమని మాయమాటలు చెప్పి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు, కాబట్టి అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు మన బ్యాంకు వివరాలు వారికి తెలపకుండా ఓటీపీలు చెప్పకుండా, తెలియని లింకులు ఓపెన్ చేయకుండా జాగ్రత్త వహించాలని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు మత్తు పానీయాలకు దూరంగా ఉండి నిషేధిత ప్యాకెట్లను నిర్మూలించే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడి సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఎస్బిఐ బ్యాంకు ద్వారా ఆరోగ్య భీమా మరియు ప్రమాద బీమాలను తీసుకొని మనకు మన కుటుంబాలకు రక్షణగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్,విడ్స్ కౌన్సిలర్ మారేపల్లి విజయకుమార్, మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు.

## ఐనవోలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు

**అయినవోలు. సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి).** ఐనవోలు మండల పరిధిలోని పున్నేల్ గ్రామానికి చెందిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గారి జన్మదినం సందర్భంగా నేడు హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుకి పుష్పగుచ్చం అందజేసిమర్యాదపూర్వకంగాకలిసిఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు కత్తి సుధీర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారుల సమస్యలపై స్పందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్

**తరిగొప్పుల సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** అక్కరాజుపల్లి ఫోతారం గ్రామాల సరిహద్దులో ఉన్న కల్వర్ట్ గత సంవత్సరం భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్నది ఈ విషయాన్ని తరిగొప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గమనించి జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు యాదగిరి గౌడ్ స్వయంగా ముందడుగు వేసి రహదారి మరమ్మతులు చేపట్టడం జరిగింది యాదగిరి మాట్లాడుతూ ఈ కల్వర్ట్ కారణంగా తంచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నవి ప్రజల ప్రాణాలు దృష్టిలో ఉంచుకొని వెంటనే మరమ్మతులు చేపట్టాం నిత్యం తరిగొప్పుల నుండి మద్దూర్ మండల కేంద్రానికి వెళ్ళే వాహనాలు ఎక్కువగా



ఈ మార్గాన్నే వినియోగిస్తారు కాబట్టి రహదారి బాగుపడటం అత్యంత అవసరం అని పేర్కొన్నారు ఈ చర్యపై వాహనదారులు రెండు గ్రామాల ప్రజలు అభినందనలు తెలిపారు.

# నేటి నుండి సాదా బైనమా దరఖాస్తుల వెరిఫికేషన్

**జనగామ కొడకండ్ల సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** నేటి నుండి మండలంలో సాదా బైనమా దరఖాస్తుల వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసిల్దార్ కోలా చంద్రమోహన్ బుధవారం తెలిపారు.

మండలంలో 2284 సాదా బైనమా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈనెల 29 వరకు వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు బృందాలు దరఖాస్తులను వెరిఫికేషన్ చేస్తారని తెలిపారు. పాకాల, రేగుల, నర్సింగాపురం, రంగాపురం, లక్ష్మక్క పల్లి గ్రామాలకు గిర్దావరు ఎన్. అశోక్, సంబంధిత గ్రామాల జిపిఓ లు, ఏడునూతుల, రామవరం, మొండ్రాయి, కొడకండ్ల గ్రామాలకు సీనియర్ అసిస్టెంట్ కే. సుమన్ సంబంధిత జిపిఓలు వెరిఫికేషన్ లో పాల్గొంటారని తెలిపారు. నాయబ్ తహసిల్దార్ ఏ. పద్మజ బృందం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.

## నూతన తహసీల్దార్ ను కలిసిన, పలు సంఘాల నాయకులు




**శాయంపేట సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి :** మండలానికి నూతనంగా వచ్చినటువంటి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ను బుధవారం బహుజన సంక్షేమ సంఘం, బహుజన స్టూడెంట్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధి, సామాజిక న్యాయం, బహుజన సంక్షేమం దిశగా పారదర్శకంగా పని చేస్తారని, అంతేకాకుండా స్థానిక మండల ప్రజల సమస్యలను ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటారని మేము ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారెపేల్లి క్రాంతి కుమార్,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపేల్లి విజయ్ కుమార్, మండల అధ్యక్షులు మారపేల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ములుకనూరులో ఎన్ డి డి బి వజ్రోత్సవ వేడుక





**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** 9ములుకనూరు మహిళా సహకార డెయిరీ ప్రాంగణంలో జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి బోర్డు (ఎన్ డి డి బి) వజ్రోత్సవ వేడుక, సహకార శ్రేయస్సు సదస్సు బుధవారం జరిగింది. ముందుగా ములుకనూరు కోఆపరేటివ్ రూరల్ క్రెడిట్ అండ్ మార్కెటింగ్ సొసైటీ వ్యవస్థాపక చైర్పర్సన్ ఎ.కె. విశ్వనాథ రెడ్డి, ఎన్ డి డి బి స్థాపక చైర్పర్సన్ డాక్టర్ వర్గీస్ కురియన్లకు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ఆరు దశాబ్దాలుగా భారత పాడి పరిశ్రమ అభివృద్ధి, సహకార ఉద్యమ బలోపేతంలో ఎన్ డి డి బి పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. వివిధ సహకార నాయకులు ప్రసంగిస్తూ డైరీ సహకారాలు గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారత, రైతుల ఆర్థిక స్థిరత్వానికి మూలస్తంభమని గుర్తు చేశారు. మహిళల ఆధ్వర్యంలోని డైరీలు కుటుంబాలకు ఉపాధి, గ్రామీణ సమాజానికి బలం ఇస్తున్నాయని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సహకార సంఘాలు, పాడి పరిశ్రమలో విశిష్ట కృషి చేసిన రైతులను సత్కరించారు. 2025 అంతర్జాతీయ సహకార సంవత్సరం స్ఫూర్తితో జరిగిన ఈ వేడుక, రైతు శక్తివంతం %-% గ్రామీణాభివృద్ధి %-% దేశ పోషక భద్రతలో సహకారాల శాశ్వత ప్రాధాన్యతను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమం లో జాతీయ రాష్ట్ర సహకార బ్యాంకుల సమాఖ్య చైర్పర్సన్ రవీందర్ రావు, ములుకనూరు క్రెడిట్ సొసైటీ చైర్పర్సన్ ఎ. ప్రవీణ్ రెడ్డి, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్పర్సన్ జి. అమిత్ రెడ్డి, ఎన్ డి డి బి సీనియర్ జీఎం డాక్టర్ వి. శ్రీధర్, డెయిరి అధ్యక్షురాలు బి. ధనశ్రీ, జనరల్ మేనేజర్ ఎం. భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# వర్ధన్నపేట నియోజకవంబి ఆర్ఎస్ సోషల్ మీడియా లోగోను ఆవిష్కరించిన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

**వర్ధన్నపేట. సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి).**
వర్ధన్నపేట నియోజకవర్గం లోని పర్వతగిరి మండల కేంద్రంలో మాజీ మంత్రి గారి నివాసంలో ఈరోజు మండల సోషల్ మీడియా కమిటీలు నిర్వహించిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా లోగోను ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లి ఈ సందర్భంగా మాజీ మంత్రి వారు మాట్లాడుతూ యువత సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉండాలి.లి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతున్న ప్రతి సందేశాన్ని ప్రభుత్వం చేస్తున్న అసమర్ధ పాలనను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలలో యువత ప్రశ్నించే గొంతుకలై తిప్పి కొడుతూ ఆక్టివ్ గా పని చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్



మీడియా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గట్ల సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి, బియ్యం, నూనె పంపిణీ చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

**రాయపర్తి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతిః**వరంగల్జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెంది నగట్ల సత్యనారాయణ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతునిరుపేద కుటుంబనికి చెందిన గట్ల సత్యనారాయణ ఇటీవల మైలారం బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ మరియు 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఫౌండేషన్చైర్మన్,బిఆర్ఎస్పార్టీజిల్లానాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల తాజా మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు సంధి వంశీధర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, బైరు యాకయ్య, గబ్బేట యాకయ్య, గుడెల్లి వెంకటయ్య, గుగులోత్ చందు నాయక్, పసునూరి శ్రీనివాస్, కోలా కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్,శివమణి, సునీల్,కోలానాగరాజు, ఐలయ్య, బోయిని కుమార్, పాల్గొన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సత్తాచాటాలి

**- కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది - మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పర్వతగిరి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండల కేంద్రంలో ముఖ్య కులస్తులు, పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి రానున్న స్థానిక ఎన్నికల జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ల గురించి ముఖ్య సూచనలు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిశానిర్దేశం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోగస్ మాటలతో ఏర్పడిన ప్రభుత్వ తీరు పనితనం బాగా ప్రజలకు అర్ధం అయ్యింది అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సత్తా చాటాలి కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. బోగస్ 420 హామీలు ఇచ్చి రైతులను , నిరుద్యోగులను ప్రజలను ఆగం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ అధికారంలోకి రావాలి అని ప్రజలు కంకణం కట్టుకున్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించడం పక్కా అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు, యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ లో 2004 పదవ తరగతి బ్యాచ్ నూతన కమిటీ ఎంపిక





**చెన్నారావుపేట సెప్టెంబర్24 (ప్రజా జ్యోతి):**
అమీనాబాద్ గ్రామంలో 2004 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సంఘం తమ భవిష్యత్తు కార్యకలాపాల కోసం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ కమిటీ ఎన్నికను గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 30 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షునిగా మోగులోజు నరేంద్రా చారి, ఉపాధ్యక్షునిగా చీర రమేష్, ప్రధాన కార్యదర్శిగా చిప్ప రాజ్‌కుమార్, కోశాధికారిగా ధార కృష్ణంరాజును ఎన్నుకున్నారు. ఈ కమిటీ విద్యార్థులందరి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని, ముఖ్యంగా గ్రామంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తామని ప్రకటించింది. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీకి పూర్వ విద్యార్థులంతా అభినందనలు తెలిపారు. ఈ కమిటీ ఎంపిక సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ నూతన కమిటీ గ్రామానికి మంచి సేవలు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లైన్ మీన్ హనుమంతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

**రాయపర్తి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతిః**వరంగల్ జిల్లా రాయపర్తి



మండలం సూర్య తండా గ్రామంలో బుధవారం విద్యుత్ శాఖ లైన్ మెన్ మునవత్ హన్మంత్ ఇటీవల ఆన్ డ్యూటీ లో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా, వారిని వారి ఇంటి కి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ జెడ్ పి టి సి రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు మునావతు నరసింహనాయకు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూసమదు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన భవానీ స్వాములు



**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 24ః**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలానికి చెందిన భవాని మాల ధారణ స్వాములు బుదవారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ లోని ఆయన నివాసంలో కలిశారు.బండి సంజయ్ ప్రతి ఏటా కరీంనగర్ పట్టనంలోని మహాశక్తిపీఠం అలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహిస్తారు.ఈ క్రమంలో రేగొండ మండలానికి చెందిన 13మంది భవానీ మాల దరించిన స్వాములు బీజేపీ జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలలో పాల్గొని పూజలు చేశారు.అనంతరం బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.సంజయ్ మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు.కలిసిన వారిలో పున్నం రవి,మైస భిక్షపతి,గండి తిరుపతి గౌడ్,సామల తిరుపతి రెడ్డి,ఎల్దండి నరేష్,సామల సురేందర్ రెడ్డి,కందుకూరి కృష్ణ,దేవాకారి ప్రతాప్,శివకృష్ణ,నరసింగరావు, గంధం శ్రీను,నాగరాజులు ఉన్నారు.

# 3 లక్షల ఎల్ఓసి చెక్కును అందజేసిన నాగపూరి కిరణ్ గౌడ్



**తరిగొప్పుల, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**
అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన పాశం వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ గౌడ్ వెంటనే స్పందించి, ఆమెకు సహాయంగా 3 లక్షల (సీఎంఆర్ఎఫ్) ఎల్ఓసి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అర్జుల సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జొన్నగోని కిష్టయ్య, పాల్గొన్నారు.ఈ సందర్భంగా జొన్నగోని కిష్టయ్య మాట్లాడుతూ, “సామాన్య ప్రజల కష్టాలను గుర్తించి, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందిస్తూ, వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించిన నాగపురి కిరణ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్సు అంజయ్య బుచ్చన్న అనిల్ ఉమేష్ రమేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను సన్మానించిన ఓసి త్రీ యూనియన్ నాయకులు

### వాల్వో డ్రైవర్స్,షావాల్ ఆపరేటర్స్, బ్లాస్టింగ్ కార్మికులు,హెల్పర్స్



గణపురం సెప్టెంబర్24ఃగణపురంమండలం పరశురాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల సింగరేణి ఓసి త్రీ లో పనిచేసే ప్రైవేట్ వాల్వో డ్రైవర్స్ షావాల్ ఆపరేటర్స్ బ్లాస్టింగ్ కార్మికులు యూనియన్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నారు వారి సమస్యల గురించి కృషి చేసి సమస్యలకు పరిష్కారం చూపినందుకు ఓసీ త్రి యూనియన్ నాయకులు ప్రైవేట్ వాల్వో డ్రైవర్స్ బ్లాస్టింగ్ కార్మికులు కలిసి భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారిని క్యాంప్ ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు కార్మికులకు ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావలని ఎమ్మెల్యే అన్నారు యూనియన్ నాయకులు కార్మికులు అందరూ ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పటి వరకు ఎ ఒక్క ప్రభుత్వం కూడ సింగరేణి ప్రైవేట్ కార్మికుల గురించి పట్టించుకోలేదు తెలంగాణాలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అయ్యాక రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ప్రైవేట్ కార్మికులకు దసరా బోనస్ గా 5500 రూపాయలు ఇచ్చినందుకుగాను భూపాల్ పల్లి జిల్లా సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బట్టీవిక్రమార్క,దుద్దిల్లా శ్రీధర్ బాబు గండ్ర సత్యనారాయణ రావు అందరితో కూడిన ప్లెక్సీ ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఇట్టి కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాచర్ల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు యూనియన్ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు,బుర్ర శంకర్ గౌడ్,దిడ్డి బాలకృష్ణ పటేల్,బండారు సురేందర్ యాదవ్,తోగారు అశోక్,పెసర మల్లేష్ ముదిరాజ్, లష్మినారాయణ,విడిదినేని వంశీ పటేల్,కుర్రి సుమన్,అల్లం రవి,చాతారాజు లష్మినందన్,రేగురి రాకేష్ రెడ్డి,దాసరి వేణు, ఆకుతోట వేణు, చంద్రమోగిలి,మునవర్, సంపత్, తిరుపతి,రాపెల్లి ఉపేందర్, రామకృష్ణ,సునీల్, శ్యామ్, తదితర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్24ః**

గణపురం మండలంలో చెల్పూర్ సబ్ స్టేషన్ లో గురువారం 33/11కే వీ విద్యుత్ మరమ్మతులు జరుగుతున్నాయి కావున చెల్పూర్ సబ్ స్టేషన్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులకు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏ ఈ వెంకటరమణ తెలిపారు.

## దివ్యాంగుల ఉద్యోగ సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీగా జమీర్ పాషా

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్24ః**



గణపురం మండలం చెల్పూర్ దివ్యాంగుల ఉద్యోగల సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీగా షేక్‌జమీర్‌పాషా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లో దివ్యాంగుల ఉద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హబీబ్ మియా అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాకతీయ ధర్మల్ పవర్ ప్రాజెక్టులో ఏ డి ఈ గా విధులు నిర్వహిస్తున్న షేక్ జమీర్ పాష దివ్యాంగుల ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. ఈ జమీర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జనరల్ సెక్రెటరీగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హబీబ్ మియాకు, రాష్ట్ర నాయకులు వెంకటనారాయణ, లక్ష్మయ్య, తోపాటు తన ఎన్నికకు సహకరించిన నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల ఉద్యోగ సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. మరోవైపు జిల్లా జనరల్ సెక్రెటరీగా షేక్ జమీర్ పాషా నియామకం కావడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. దీనితోపాటు ప్రెసిడెంట్ ఆలేటి సాంబయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నాల తిరుపతి, వైట్ ప్రెసిడెంట్ అన్నం సహోదరు, గుండా రమేష్,వెంకటలక్ష్మి, సుమతి, ప్రశాంత్, చీఫ్ అడ్వైజర్ వేణుగోపాల్,అసిస్టెంట్ డైరెక్టర్ మెడికల్ కాలేజ్ భూపాలపల్లితదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణదేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత

**- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం**

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలోని రామాలయంలో దుర్గామాత ఉత్సవ కమిటీ చైర్మన్ చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత బుధవారం అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంకు చెందిన భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్నపూర్ణా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.అదేవిధంగా ములుగు జిల్లాలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ సైతం తరలివచ్చి అన్నపూర్ణాదేవిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం రైస్ మిల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 2 వేల మంది భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.ఈ సందర్భంగా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ..దుర్గామాత సన్నిధికి చేరుకొని అన్న పూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ములుగు జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తో పాటు రైస్ మిల్లర్స్ ను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రైస్ మిల్లర్ అసోసియేషన్ కార్యదర్శి సహోదర్ రెడ్డి కోశాధికారి ఎలగందుల మోహన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు తీగల రాజేష్ గౌడ్

**-కాంగ్రెస్ పార్టీ బలోపితం కోసం అను నిత్యం కృషి చేస్తున్న యువనాయకుడు**
**-తండ్రికి తగ్గ తనయుడు తనయుడు నుంచి తండ్రి స్థాయిని అందుకున్న అడ్వాకేట్ రాజెష్ గౌడ్**
**-చింతలపల్లి గ్రామానికి సర్పంచ్ ఎంపీటీసీగా మా తండ్రి తీగల రవీందర్ గౌడ్ ఎన్నికై గ్రామ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారు**
**-జెడ్పిటీసీగా గెలిపిస్తే..సంగెం మండలంను రాష్టస్థాయిలో నిలిపి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా**
**-మండల ప్రజలు ఏకమై జెడ్పిటిసిగా ఆశీర్వదించగలరు..**
**-కాంగ్రెస్ పార్టీ యువనేత అడ్వాకేట్ తీగల రాజేష్ గౌడ్**



**సంగెం,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి):**

తన తండ్రి,మాజీ సర్పంచ్ ఎంపిటీసీ కాంటెస్ట్ జెడ్పిటీసీ దివంగత తీగల రవీందర్ గౌడ్ అడుగుజాడల్లో నడుస్తానని,ఆయన చివరి కోరిక మేరకు వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు వరంగల్ ఎంపీ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారాలతో సంగెం మండల జెడ్పిటీసీ గా పోటీచేసి అత్యధిక మెజార్టీతో విజయడంకా మొగిస్తానని ధీమా వ్యక్తం చేశారు.వరంగల్ జిల్లా పరకాల అసెంబ్లీ నియోజకవర్గంలోని సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన క్రీ.శే.దివంగత తీగల రవీందర్ గౌడ్ తనయుడు తీగల రాజేష్ గౌడ్ న్యాయవాదిగా కాంగ్రెస్ పార్టీ తోటే ప్రజాసేవకు అంకితమై మండలంలో ఉన్న గ్రామ ప్రజలకు మరింత చేరువయ్యారు. ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల ద్వారా అనేక గ్రామాలకు అత్యంత సన్నితుడై ప్రజల హృదయాల్లో మెదిలి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇద్దరు మంత్రులకు ఎంపికి ఎమ్మెల్యేకి అనుచరునిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.కాంగ్రెస్ పార్టీ తన సేవలను గుర్తించి మండల అధ్యక్షుడిగా ఇచ్చిన వద్దనుకొని గ్రామ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల సభ్యులుగా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ పరకాల ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాష్ రెడ్డిని వరంగల్ ఎంపీగా కడియం కావ్యను గెలిపించుకోవడం కోసం ప్రత్యేక కృషి చేశారు.నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపితం చేయడం కోసం అనునిత్యం కృషి చేస్తున్న తీగల రాజేష్ ఇటీవల జరిగిన పరకాల నియోజకవర్గ అసెంబ్లీ వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకోవడంలో క్రియాశీల పాత్ర పోషించి,వారికి మండలంలో ప్రధాన అనుచరుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.ఇప్పటికీ సంగెం మండలంలోని అన్ని గ్రామాలలో బిసి ఎస్సి ఎస్టీ,ఇతర ప్రజలకు అత్యంత ఆప్తుడై తలలో నాలుకలా మెదులుతున్న అడ్వాకెట్ తీగల రాజేష్ కు రాజకీయ ఉజ్వల భవిష్యత్తు ఉందని సంగెం మండలంలోని ప్రజలు తెలియజేస్తున్నారు.

# కెటిపిపిలో బతుకమ్మ వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్24ః**

చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో బుధవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగఢ ప్రకాష్ రమణి గాయత్రి దంపతులు హాజరయ్యారు. కెటిపిపి మహిళా ఉద్యోగులు తీరొక్క పూల తో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు,, మహిళా ఉద్యోగులు, ఇంజనీర్లు, అధికారులు అసోసియేషన్, యూనియన్ నాయకులు, అర్టీజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### పిహెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష

### అప్పయ్య పల్లి లో వైద్య శిబిరం

**గణపురం ప్రజజాజ్యోతి సెప్టెంబర్ 24:** మేజర్ న్యూస్ సూర్య: ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష అన్నారు. బుధవారం మండలంలోని అప్పయ్య పల్లి గ్రామంలో వైద్యాధికారిణి అనూష ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వర పీడితులను గుర్తించి వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జ్వర పీడితులు పెరుగుతున్నారని దగ్గు జలుబుతో బాధపడుతున్నారని అన్నారు. గ్రామాలలో ఇప్పటికే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నామని అనూష తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యురాలు నిహారిక సూపర్వైజర్ రాజేశ్వరి,మాజీ ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య ఏఎన్ఎం రజిత ఆశ పద్మ, సంధ్య లు పాల్గొన్నారు.




## అరుణపూర్ణాదేవి అలంకరణతో దర్శనమిచ్చిన దుర్గామాత.

**నల్లబెల్లి/ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి ):**నల్లబెల్లి హనుమాన్ దేవస్థానం ప్రాంతంలో శ్రీ వాగ్దేవి యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్నవరాత్రి మహెూత్సవాలలో బుధవారం అమ్మవారికి అన్నపూర్ణ దేవి అలంకరణతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు కడివండి ఆచార్య గణేష్ శర్మ వైదిక మంత్రోచ్చరణల నడుమ అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజల సుఖశాంతి, సమృద్ధికోసం అమ్మవారి ఆశీస్సులు పొందేలా హెూమ-పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంలో ఉడుత భాస్కర్ - లావణ్య దంపతులు అమ్మవారి మాలధారణ చేసుకొని సేవలందించారు. భక్తులు ఉడుత దినేష్, గాజుల ప్రభాకర్ తో పాటు కళా సంస్థ గౌరవాధ్యక్షులు సామల వీరన్న, బొద్దుల సాంబమూర్తి, అధ్యక్షుడు రఘుశాల ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఉడుత నవీన్, కమిటీ సభ్యులు తరుణ్, వికేష్, సుజిత్, రంజిత్, కోటిలింగా చారి, ఈశ్వర్, కిషోర్ తదితరులు పాల్గొని మహెూత్సవాన్ని విజయవంతం చేశారు.



## శరన్నవరాత్రి ఉత్సవాల్లో బిజెపి నేతలు





**పరకాల,సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి):**బిజెపి నాయకులు బెజ్జంకి పూర్ణచారి, వాణిశ్రీ దంపతుల ఆధ్వర్యంలో స్వర్ణకార సంఘం నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఈ రోజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ , మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, కొలనుపాక భద్రయ్య, మార్త బిక్షపతి, గోగుల రాజిరెడ్డి, మేకల రాజ వీరు, పాలకుర్తి తిరుపతి, ఆకుల రాంబాబు, కట్టగాని శ్రీకాంత్, పుట్ట రవీందర్, ఎద్దులాపురం శ్రవణ్ కుమార్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని బాలరక్ష భవన్ ప్రాంగణంలో ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ విపి సూర్యచంద్రకళ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఈ పండుగలోని ఐక్యత,సౌభ్రాతృత్వం, ఆడపడుచుల ఆత్మీయత ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. స్త్రీ,శిశు,సంక్షేమ శాఖలో పని చేస్తున్న సిబ్బందికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ..బతుకమ్మ పండుగలోని గొప్పతనం, మహిళల భాగస్వామ్యం, సమాజంలో వారి స్థానం గురించి గొప్పగా విశదీకరించారు. ప్రముఖులు,సిబ్బంది,స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొని పూలతో అలంకరించిన బతుకమ్మను నృత్యాల మధ్య ఆడుతూ పాడుతూ ఆరాధించి వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యాక్రమంలో జిల్లా



న్యాయసేవాధికారిసంస్థ కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి టి.కన్నయ్య లాల్,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జి.జ్యోష్ణ,డిడబ్ల్యుఓ తుల రవి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సిహెచ్.వేణు గోపాలచారి,జనరల్ సెక్రటరీ రంగోజు బిక్షపతి,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.రాం సింగ్,ఏజిపి బాలుగు చంద్రయ్య,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు మేకల మహేందర్,బానోత్ స్వామి దాస్,సిడిపిఓ కె. శిరీష,డిడబ్ల్యుఓ సిబ్బంది, సఖి సిబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్,డిసిపియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి పిహెచ్ సిలో చిల్డ్రన్స్ హెల్త్ స్క్రీనింగ్

### "స్వస్థ నారీ సశక్త్ పరివార్"

**పరకాల,సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" లో భాగంగా నడికుడా మండలం రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రత్యేక చిన్నపిల్లలా హెల్త్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ అనూహ్యలు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాల తో గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ వైద్య నిపుణులను ఎం జి ఎం వైద్య నిపుణుల ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు మహిళలకు సంబంధిత పలు వైద్య సేవలు అందించబడినవి. ఈ కార్యక్రమం లొ స్థానిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుడా ఆధ్వర్యంలో బిల్డ్ నౌ యాప్‌పై అవగాహన సదస్సు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'బిల్డ్ నౌ ' యాప్ పై కుడా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. 120 గ్రామాల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌లు, పంచాయతీ రాజ్ కార్యదర్శులు పాల్గొన్నారు. చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వైస్ చైర్మన్ చాహత్ బాజపేయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ యాప్ ద్వారా ఇంటి భవన అనుమతులు నిమిషాల్లో పొందవచ్చని, 75 గజాలలోపు స్థలాలకు వెంటనే అనుమతులు లభిస్తాయని తెలిపారు. ఏ ఐ ఆధారితంగా పని చేసే ఈ యాప్ పారదర్శకతను, వేగాన్ని పెంచుతుందని అన్నారు. టీడీసీపీ, రెవెన్యూ, అగ్నిమాపక శాఖలతో అనుసంధానం. అధికారులు ఫైళ్లను వేగంగా క్లియర్ చేయాలని, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ప్రజలకు సేవలందించాలని సూచించారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ మొగిలిచెర్లలో మేప్మా ఆధ్వర్యంలో ఝాన్సీ రాణి పట్టణ పరస్పర సహాయక సహకార సమాఖ్య నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం" కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి దామెరలో "పరకాల ఇందిరా మహిళా డైరీ" ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థిక, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయని, ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, టీఎంసీ రమేష్, సీఓ రజిత, సమాఖ్య అధ్యక్షురాలు మమత తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించారు. **పరామర్శ..** ఊరుగొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపక పాణి ఇటీవల మరణించగా కుటుంబాన్ని పరామర్శించి ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ తరఫున కుడా ఆఫీస్ లో ఆర్థిక సాయం చేయడం జరిగింది.

## ప్రతి హెల్త్ కేర్ విజయానికి ఫార్మసిస్ట్ ఔషధ వినియోగం, నిర్వాహణ మరియు నిల్వలో నైపుణ్యం

**సరైన మోతాదు, సరైన విధానం, సరైన నిల్వ జీవన రక్షణకు ఫార్మసిస్ట్ వంతు బాధ్యత**



**గొల్లపల్లి, బుధవారం, 24 సెప్టెంబర్, ప్రజాజ్యోతి:** సెప్టెంబర్ 25, మనం ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం జరుపుకుంటున్నాము. "థింక్ హెల్త్, థింక్ ఫార్మసిస్ట్" అనే భావనతో, ఔషధ వినియోగం, నిర్వాహణ మరియు నిల్వలో ఫార్మసిస్టులు పోషిస్తున్న కీలక పాత్రను మనం గర్వంగా గుర్తించవలసిన రోజు ఇది. ప్రతి సరైన మోతాదు, సరైన విధానం, సరైన నిల్వ జీవన రక్షణకు నిదర్శనం. ఫార్మసిస్టుల సేవకు మనందరం కృతజ్ఞతలు తెలుపుదాం. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ దినోత్సవం కేవలం ఫార్మసీ వృత్తిని గౌరవించడమే కాకుండా, ప్రజారోగ్య రక్షణలో ఫార్మసిస్టులు పోషిస్తున్న అమూల్యమైన పాత్రను గుర్తించే గొప్ప అవకాశం. ఫార్మసిస్టులు కేవలం ఔషధాలను అందించే వ్యక్తులు మాత్రమే కాదు. వారు రోగులకు సరైన ఔషధం, సరైన మోతాదు, సరైన సమయం, మరియు సరైన విధానం లో అందించడం ద్వారా జీవన రక్షణకు ఆదర్శంగా నిలుస్తారు. ఇలాంటి సేవ ద్వారా ప్రతి రోగి తన ఆరోగ్యాన్ని సక్రమంగా, సురక్షితంగా పరిరక్షించుకోవచ్చు. ఔషధ నిర్వాహణలో ఫార్మసిస్టుల బాధ్యత ఎంతో విస్తృతం. రోగులకు మందుల పరిమాణం, వాడే సమయం, ఆహార సంబంధిత మార్గదర్శకాలు, దుష్ప్రభావాల వివరాలు వంటి సమాచారాన్ని అందించడం, మందుల సమర్థతను పెంచి, దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది రోగి ఆరోగ్యానికి కీలకమైనది. మరియు ఔషధాల నిల్వ కూడా ఆరోగ్య రక్షణలో ఒక ముఖ్యమైన అంశం. ఉష్ణోగ్రత, తేమ నియంత్రణ, సరిగా మూతివేయడం వంటి నియమాలు పాటించకపోతే ఔషధం తన ప్రభావాన్ని కోల్పోవచ్చు లేదా రోగికి హానికరంగా మారవచ్చు. అందుకే ఫార్మసిస్ట్ యొక్క మార్గదర్శనం అవసరం. ప్రతీ ఫార్మసీ పేషెంట్ తన ఆరోగ్యం కోసం ఫార్మసిస్ట్ సలహాను తప్పక తీసుకోవాలి. ఇది కేవలం ఔషధ విక్రయమే కాకుండా, సమగ్ర ఆరోగ్య పరిరక్షణకు ఒక సువిధానం. ఫార్మసిస్టులు మా సమాజంలో విశ్వసనీయ ఆరోగ్య రక్షకులుగా నిలుస్తూ, ప్రతి వ్యక్తికి ఆరోగ్యానికి అవసరమైన సరైన మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నారు. ఈ ప్రత్యేక దినోత్సవం సందర్భంలో, మనం ఫార్మసీ విద్యను మరింత అభివృద్ధి చేయాలని, ఔషధ వినియోగంపై సామాజిక అవగాహనను పెంపొందించాలని, మరియు ఆరోగ్య రక్షణలో ఫార్మసిస్టుల పాత్రను బలపర్చాలని సంకల్పించుకోవాలి. భారత ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ శాఖ తరఫున, ఈ పవిత్ర వృత్తికి తన జీవితాన్ని అంకితం చేసిన ప్రతి ఫార్మసిస్ట్, విద్యార్థి మరియు ఆరోగ్య నిపుణులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మన సమాజం "థింక్ హెల్త్, థింక్ ఫార్మసిస్ట్" అనే ధ్యేయంతో ముందుకు సాగాలి. ఎందుకంటే ప్రతి చిన్న ఔషధ సలహా, ప్రతి సరైన నిల్వ విధానం, ప్రతి సరిగ్గా ఇవ్వబడిన మోతాదు అనేది ఒక జీవితం కాపాడే ఘనత. జి. కొటేశ్వరరావు అధ్యక్షులు, భారత ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ తెలంగాణ

## డాక్టర్ మడికొండ శీనును సన్మానించిన సోద



**పరకాల, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి):** ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా డాక్టర్ మడికొండ శ్రీను నియామకమైన సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ మడికొండ శ్రీనును శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సోద రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మడికొండ శీను ఉన్నతమైన పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- డాక్టర్ స్వాతి లక్ష్మణ్**

**కోరుట్ల సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి:** ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే ప్రభుత్వం మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని వైద్యాధికారిని డాక్టర్ స్వాతి లక్ష్మణ్ తెలిపారు. బుధవారం అల్లమయ్యగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి సశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన వైద్య శిబిరంలో ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే తమ యొక్క కుటుంబం అంతా ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్, గైనకాలజిస్ట్ డాక్టర్ రూహి మంజూర్, జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ ఇమిథ్యాజ్ అలీ మరియు జనరల్ సర్జరీ నిపుణులు డాక్టర్ అచ్యుత్ పాల్గొన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని మున్సిపల్ కార్మికులతో పాటు 114 మంది సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ స్వాతి లక్ష్మణ్, డాక్టర్ రాధా రాణి, కమ్యూనిటీ ఆర్గనైజర్ మజీద్ మరియు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఫ్రెండ్స్ కిట్టి పార్టీ బతుకమ్మ సంబరాలు

**జగిత్యాల, సెప్టెంబర్ 24, ప్రజాజ్యోతి :**బతుకులలో మంచిని కోరే బతుకమ్మ సంబరాలు జగిత్యాలలో ఘనంగా జరుగుతున్నాయి. జగిత్యాల పట్టణం లోని విద్యానగర్ ఫ్రెండ్స్ కిట్టి పార్టీ మహిళా సభ్యుల ఆధ్వర్యంలో నాల్గవ రోజు బతుకమ్మ సంబరాలు వైభవంగా ఉత్సాహంగా సాగాయి. కిట్టి పార్టీ సభ్యులు బతుకమ్మ పాటలతో బతుకమ్మ ను కొలుస్తూ సంబరంగా జరుపుకొన్నారు. ఇందులో ఫ్రెండ్స్ కిట్టి పార్టీ సభ్యులు హరిప్రియ, అనిత, సాహితీ, శైలజ, మౌనిక, సరిత, మాధవి, లావణ్య, శ్రీలత, సింధు, జలజ, సౌమ్య, సంగీత, లహరిక, సాధనతో పాటు పలువురు ఉన్నారు.

## బతుకమ్మ పండుగకు ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి) :** బతుకమ్మ పండుగ సందర్భంగా బుధవారం, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, స్థానిక పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్, మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు సంబంధించి పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, పట్టణ పరిధిలోని బతుకమ్మ ఘాట్ల వద్ద పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా నిర్వహించి,ఎలాంటి ఆటుపోటు లేకుండా పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా,ప్రశాంతంగా జరుపుకునేలాగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో,మున్సిపల్ కమిషనర్ తో పాటు రాజ్ కుమార్, శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ కుమార్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.